# గ్రామీణ విత్తనోత్పత్తి పథకం

భారత ప్రభుత్వం సుమారు 15 సంవత్సరాల క్రితం గ్రామీణ విత్తనోత్పత్తి పథకాన్ని ప్రారంభించింది. నాణ్యమైన విత్తనాన్ని రైతులకు సకాలంలో అందుబాటు చేయడమైనది. నోటిఫైడ్ రకాల విత్తనోత్పత్తిలో రైతులను ప్రోత్సహించడమైనది. అన్ని రాష్ట్రాలు తమ రైతులకు ప్రయోజనం కలిగెలా, ఈ పథకం అమలు చేయడమైనది. ఈ పథకం ప్రారంభంలో 60 శాతం కేంద్ర వాటా మరియు 40శాతం రాష్ట్ర వాటా నిధులతో మూల విత్తనం సరఫరా చేయడమైనది.

విత్తనోత్పత్తిలో రైతులకు శిక్షణా ఇవ్వడం జరిగేది. ఈ విధానంలో తోటి రైతులు ఎస్.వి.పి. ప్లాట్ల నుండి విత్తనాన్ని ఏ విధమైన ధృవీకరణ లేకుండా సేకరించేవారు. ఎస్.వి.పి. ప్లాట్ల నుండి విత్తనాన్ని సేకరించి తోటి రైతులకు పంపిణీ చేయడానికి ఎటువంటి సంస్థాగత యంత్రాంగం లేదు. వ్యూహం లేదు. అనేక సందార్భల్లో విత్తనాన్ని ధాన్యంగా విక్రయించబడేవి. కానీ తరువాత ధృవీకరణ యొక్క ప్రాముఖ్యతని గ్రహించి, ఎంపిక చేసిన పంటలకు భారత ప్రభుత్వం ధృవీకరణ విత్తనోత్పత్తి పథకం ప్రారంభించింది.

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ ఆర్.బి.కె స్థాయిలో ముందుగా పరీక్షించబడిన విత్తనాలు సరఫరా చేయాలని కోరుకుంటోంది. తదనుగుణంగా, గ్రామీణ విత్తనోత్పత్తి పథకం అమలు చేయబడుతోంది. ఈ పథకం యొక్క సారూప్యత క్రింది విధంగా ఉంది. వ్యవసాయ శాఖ ఈ పథకం అమలు పరుస్తుంది.

- విత్తనోత్పత్తికి అనువైన ప్లాట్లు ఆర్.బి.కె వారిగా ఎంపిక చేయడం, ఉత్సాహం, పరిజ్ఞానం ఉన్న రైతుల ఎంపిక.
- ఆర్.బి.కెలో ఎంపిక చేసిన రైతులు మరియు ప్లాట్ల వివరాలు ప్రచురించడం.
- రైతుల గ్రూపులచే కార్యక్రమ పర్యవేక్షణ.
- రాష్ట్ర విత్తనాభివృద్ధి క్షేత్రాలు, ఎ.ఎన్‌జిఆర్‌ఎయు మరియు ఎపిఎస్‌ఎస్‌డిసిఎల్ నుండి మూలవిత్తన సేకరణ.
- ఎంపిక చేసిన రైతులకు ఆర్.బి.కెలలో నిర్ణీత సబ్సిడీపై మూల విత్తనం పంపిణీ చేయడం.
- వి.ఎ.ఎ. ద్వారా ఎ.పి. ఎస్.ఎస్.సి.ఎతో సాగుదారుల నమోదు.
- వి.ఎ.ఎ.లకు విత్తనోత్పత్తి పంటకోత మరియు ప్రాసెసింగ్‌పై శిక్షణ నిర్వహించడం.
- రైతులకు, విత్తనోత్పత్తి, పంటకోత మరియు ప్రాసెసింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం.
- ఎ.పి.ఎస్.ఎస్.సి.ఎ ద్వారా విత్తన ధృవీకరణ
- ఎ.పి.ఎస్.ఎస్.డి.సి.ఎల్ ద్వారా విత్తన సేకరణ మరియు సబ్సిడీపై విత్తన పంపిణీ చేయడం
- గ్రామ స్థాయిలో ప్రాసెసింగ్ మరియు నిల్వ సౌకర్యాల గుర్తించి వినియోగించడం
- ఆర్.బి.కెల ద్వారా విత్తన పంపిణీకి అవసరమైన మద్దతు అందించడం.
- ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా ఎస్.వి.పి. / సి.ఎస్.పి ప్లాట్లలను రికార్డ్ చేయడం. దీని వలన విత్తనం యొక్క మూలాలను నిర్ధారించవచ్చు.

**<u>కార్యక్రమం యొక్క ప్రయోజనాలు:</u>**

- గ్రామంలోనే ఆర్.బి.కెల ద్వారా సరసమైన ధరకు ముందుగా పరీక్షించిన విత్తనాన్ని సరఫరా చేయడం.
- ఉత్పత్తి చేయబడిన విత్తనం "సబ్సిడీ విత్తన పంపిణీ కార్యక్రమం ద్వారా పంపిణీ చేయడం.
- పొలం నుండి ప్రాసెసింగ్ యూనిట్‌కి, నిల్వ చేయు ప్రదేశమునకు అనంతరం మండల కేంద్రానికి అయ్యేవిత్తన రవాణా ఖర్చు తగ్గుతుంది.
- ఆర్.బి.కె.ల ద్వారా గ్రామాల్లో విత్తనోత్పత్తి ద్వారా విత్తన నాణ్యతపై రైతులకు సంపూర్ణ విశ్వాసం కలుగుతుంది.
- సీజన్ ప్రారంభానికి ముందే నాణ్యమైన విత్తనం అందుబాటులోకి వస్తుంది.
- మండల కేంద్రంలో విత్తన పంపిణీ చేయడానికి రైతులు మరియు అధికారుల యొక్క సమయం, శక్తి మరియు ఖర్చులు తగ్గుతాయి.
- రైతులు / రైతు సంస్థల ఆధ్వర్యంలో విత్తన ఉత్పత్తి మరియు పంపిణీ.

**విత్తన రాయితీ- శిక్షణ మరియు విత్తన ధృవీకరణ:**

విత్తన రాయితీ- 50 శాతం రాయితీపై ఆహార ధాన్యాలు, చిరుధాన్యాల మూల విత్తనం, 60 శాతం రాయితీ పై అపరాలు మరియు నూనె గింజల మూల విత్తనం మరియు 75 శాతం రాయితీపై వేరుశనగ మూల విత్తనం సరఫరా చేయబడును.

**రైతు శిక్షణా కార్యక్రమాలు:**

డి.ఆర్.సిల ద్వారా రైతులకు విత్తనోత్పత్తి మరియు పంటకోత అనంతర విత్తన సాంకేతికతపై 3 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించబడును. ( ఒక్కో గ్రూపుకు 50-150 రైతులు) రూ. 15000 శిక్షణా కార్యక్రమాలకు కేటాయించడమైనది.

**విత్తన ధృవీకరణ:** విత్తన ధృవీకరణ ఖర్చులో 50 శాతం లేదా గరిష్ఠంగా రూ.600/- హెక్టారుకు ఇవ్వబడును.

ప్రభుత్వం ఆదేశాలనుగుణంగా సబ్సిడీ విత్తన కార్యక్రమం క్రింద అవసరమైన మొత్తం విత్తనాన్ని గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా ఉత్పత్తి చేయడానికి ప్రణాళిక చేయబడింది. వరి, పప్పుధాన్యాలు మరియు చిరుధాన్యాలు కూడా గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా విత్తన ఉత్పత్తి మరియు పంపిణీ చేయుటకునిర్ణయించడమైనది.

భవిష్యత్తులో ఆర్.బి.కెల ద్వారా గ్రామ స్థాయిలో విత్తన ఉత్పత్తి, ప్రాసెసింగ్ నిల్వ మరియు పంపిణీ చేయడం ద్వారా గ్రామాల మొత్తం విత్తన అవసరాన్ని తీర్చవచ్చు.

ఖరీఫ్ 2022లో, 3124 క్విం॥ మూల / సర్టిఫైడ్ విత్తనాన్ని 12875 మంది రైతులకు పంపిణీ చేయడమైనది 515 ఎస్.వి.పి/ సి.ఎస్.పి యూనిట్ల నిర్వహించబడ్డాయి. రబీ 2022-23లో 1755 క్వి॥ మూల/ సర్టిఫైడ్ విత్తనాన్ని గ్రామీణ విత్తనోత్పత్తి పథకం అమలుకు కేటాయించడమైనది.

అదనపు వ్యవసాయ సంచాలకులు (ఇన్‌పుట్స్)

Signed by Vinai Chand
Gorle
Date: 20-12-2022 17:55:32
Reason: Approved